టెట్ – 2 తెలుగు – మెథడాలజీ

# 2. భాషా నైపుణ్యాలు

1. భాషలో సంపూర్ణమైన అధికారాన్ని కలగజేసేవి?
   ఎ) భాషణ నైపుణ్యం బి) భాషా నైపుణ్యాలు సి) క్రీడా నైపుణ్యాలు డి) ఇవన్నీ
2. భాషా నైపుణ్యాలకు మరో పేరు?
   ఎ) చతుర్విధ భాషా నైపుణ్యాలు బి) భాషా కౌశలాలు
   సి) భాషా నైపుణ్య చతుష్కం డి) ఇవన్నీ
3. ఇతర భాషా నైపుణ్యాలు ఏ నైపుణ్యం మీద ఆధారపడి ఉంటాయి?
   ఎ) శ్రవణం బి) భాషణం సి) పఠనం డి) లేఖనం
4. 'మల్లె మొగ్గ మెల్లగ వచ్చి గిల్లిపో' ఆట ద్వారా పెంపొందించే భాషా నైపుణ్యం?
   ఎ) లేఖనం బి) పఠనం సి) శ్రవణం డి) భాషణం
5. 'వాచిక చర్య' అని ఏ భాషా నైపుణ్యాన్ని అంటారు?
   ఎ) భాషణం బి) లేఖనం సి) పఠనం డి) శ్రవణం
6. 'వచ్' అనే సంస్కృత ధాతువు నుంచి ఏర్పడ్డ పదం?
   ఎ) వాచికం బి) వాక్కు సి) వచనం డి) ఇవన్నీ
7. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది' ఇది ఏ భాషా నైపుణ్యం?
   ఎ) శ్రవణం బి) భాషణం సి) పఠనం డి) లేఖనం
8. అధ్యాపన శాస్త్రం ఆధునిక బోధనా పద్ధతిననుసరించి భాషా బోధన ఎలా ప్రారంభం కావాలని చెబుతుంది?
   ఎ) సంభాషణ ద్వారా బి) వాచిక చర్యతో
   సి) ప్రశ్నావళిలో డి) అక్షరాలను దిద్దించడంలో
9. బాలల్లో ఆలోచనా శక్తిని పెంచడానికి దోహదపడేది?
   ఎ) ప్రశ్నావళి బి) సంభాషణలు సి) కథాకథనం డి) ప్రసంగాలు
10. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు చెప్పాల్సిన కథలు?
    ఎ) నీతి కథలు బి) పేదరాశి పెద్దమ్మ కథలు సి) అద్భుత కథలు డి) ఇవన్నీ
11. ఉన్నత దశ విద్యార్థుల వాచిక చర్యాభివృద్ధి కోసం చేపట్టే చర్యల్లో చివరిది?
    ఎ) వక్తృత్వ శిక్షణ బి) ప్రసంగాలు సి) గోష్ఠులు డి) భాషా క్రీడలు
12. నోటి పైభాగంలో కదలిక లేని దంతం, మూర్ధం, తాలువులను ఏమంటారు?
    ఎ) స్థానం బి) కరణం సి) ప్రయత్నం డి) వాగింద్రియం

13. అల్ప ప్రాణ నాదాత్మకమైన తాలవ్య ధ్వని ?

ఎ) ఛ బి) జ సి) ప డి) క

14. విద్యార్థులు వాచిక చర్య సందర్భంలో చేసే దోషం?

ఎ) భావ దోషం బి) భాషా దోషం సి) ఉచ్చారణ దోషం డి) ఇవన్నీ

15. 'భారతం' బదులుగా 'బారతం' అని పలికితే అది ఏ భాషా దోషం?

ఎ) అచ్చులకు హల్లులు పలకడం

బి) మహా ప్రాణాలకు బదులు అల్ప ప్రాణాలు పలకడం

సి) అల్ప ప్రాణాలకు బదులు మహా ప్రాణాలు పలకడం

డి) వర్ణ మార్పిడి దోషం

16. 'వర్ణ మార్పిడి దోషానికి' ఉదాహరణ?

ఎ) మిలిగిన బి) సందమామ సి) ఆచ్చర్యం డి) విధ్య

17. చతుర్విధ భాషా నైపుణ్యాల్లో కష్టతరమైంది?

ఎ) శ్రవణం బి) పఠనం సి) భాషణం డి) లేఖనం

18. మన దేశంలో సాంప్రదాయికంగా వస్తున్న ప్రాచీన పఠన బోధనా పద్ధతి?

ఎ) కథా పద్ధతి బి) అక్షర పద్ధతి సి) వాక్య పద్ధతి డి) పద పద్ధతి

19. విద్యార్థుల ఉచ్చారణా దోషాలను కనుగొని సవరించడానికి ఏ పఠనం ఉపకరిస్తుంది?

ఎ) బాహ్య పఠనం బి) ప్రకాశ పఠనం సి) మొదటి రెండూ డి) విస్తార పఠనం

20. చూపు మేర, పలుకు మేరలకు సహసంబంధం ఏ భాషా నైపుణ్యానికి చెందింది?

ఎ) పఠనం బి) శ్రవణం సి) లేఖనం డి) భాషణం

21. ఒక్క గుక్కలో అర్థవంతంగా పలకగలిగే పద సముదాయాన్ని ఏమంటారు?

ఎ) పలుకు మేర బి) వాఙ్మితి సి) మొదటి రెండూ డి) నయనమితి

22. వాగింద్రియాలకు శ్రమ ఉండని పఠన పద్ధతి?

ఎ) క్షుణ్ణ పఠనం బి) మౌన పఠనం సి) ప్రకాశ పఠనం డి) బాహ్య పఠనం

23. గద్య పద్యాలను ప్రతిపదార్థ తాత్పర్యాలతో పరిపూర్ణంగా తెలుసుకొంటూ చదివే పఠన పద్ధతి?

ఎ) మౌన పఠనం బి) బాహ్య పఠనం సి) విస్తార పఠనం డి) క్షుణ్ణ పఠనం

24. మాతృభాషా ప్రయోజనాలన్నింటినీ చాలావరకు సాధించేందుకు అవకాశం ఉన్న పఠన పద్ధతి?

ఎ) విస్తార పఠనం బి) క్షుణ్ణ పఠనం సి) ప్రకాశ పఠనం డి) బాహ్య పఠనం

25. భాష కంటే విషయం, భావం ప్రాధాన్యత వహించే పద్ధతి?

ఎ) మౌన పఠనం బి) బాహ్య పఠనం సి) విస్తార పఠనం డి) క్షుణ్ణ పఠనం

26. పఠన, లేఖనాల్లో పఠనం స్తబ్దాంశం అయితే లేఖనం?

ఎ) కారకాశం బి) కారణాంశం సి) ప్రేరణాంశం డి) లక్షణాంశం

27. భాషణంలోని భాషా ధ్వనులు కర్ణగోచరాలు అయితే లేఖనంలో?

ఎ) శ్రవణ గోచరం బి) శబ్ద గోచరం సి) మనో గోచరం డి) నయన గోచరం

28. వాగ్రూపమైన భాషకు స్థిరమైన రూపాన్ని చూపించేది?

ఎ) పఠనం బి) లేఖనం సి) శ్రవణం డి) భాషణం

29. మంచి దస్తూరికి ఉండాల్సిన లక్షణం?

ఎ) భంగిమ బి) సమత సి) స్పష్టత డి) ఇవన్నీ

30. రాసేటప్పుడు మణికట్టును ఏటవాలుగా ఎంత కోణంలో వంచి రాయాలి?

ఎ) $45^0$ బి) $44^0$ సి) $46^0$ డి) $42^0$

31. దృష్ట లేఖనానికి మరో పేరు?

ఎ) ఉక్త లేఖనం బి) చూచిరాత సి) ఒరవడి డి) ఇవన్నీ

32. ఉక్త లేఖనాన్ని మూడు సార్లు చెప్పినప్పుడు 3వ సారి చేయాల్సిన పని?

ఎ) అవధానంతో వినడం బి) రాయడం

సి) సరిచూసుకోవడం డి) ఇవేవీ కాదు

33. "Bad spelling is the result of bad hearing" అని చెప్పింది?

ఎ) రైబర్న్ బి) బేకన్ సి) రాస్ డి) హెగల్

34. కిందివాటిలో స్తబ్ధాంశం?

ఎ) శ్రవణం బి) పఠనం సి) మొదటి రెండూ డి) భాషణం

35. కిందివాటిలో అనునాసిక దోషానికి ఉదాహరణ?

ఎ) కారనం బి) దేసం సి) విధ్య డి) ఇనాయక

36. వీరయ్యకు బదులు ఈరయ్య అని పలికితే అది ఏ దోషం?

ఎ) అచ్చులకు హల్లులు పలకడం బి) సంయుక్తాక్షరాలను ద్విత్వాక్షరాలుగా పలకడం

సి) హల్లులకు అచ్చులు పలకడం డి) వర్గమార్పిడి దోషం

37. 'పోతన బిరుదు ఆదికవి' అని పలికితే అందులోని దోషం?

ఎ) భాషా దోషం బి) భావ దోషం సి) వేగోచ్చారణం డి) ఉచ్చారణ దోషం

38. కింది వాటిలో ఊష్మాక్షరం?

ఎ) వ బి) ష సి) ర డి) య

39. కింది వాటిలో కరణం?

ఎ) దంతం బి) జిహ్వాగ్రం సి) గళగర్తం డి) ఇవన్నీ

40. ప్రకాశ పఠనానికి భిన్నమైన పఠన పద్ధతి?

ఎ) మౌన పఠనం బి) బాహ్య పఠనం సి) మొదటి రెండు డి) విస్తార పఠనం

SAKSHI

## సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) సి 5) ఎ 6) డి 7) బి 8) బి 9) ఎ 10) డి 11) సి 12) ఎ 13) బి 14) డి 15) బి 16) ఎ 17) డి 18) బి 19) సి 20) ఎ 21) సి 22) బి 23) డి 24) బి 25) సి 26) ఎ 27) డి 28) బి 29) డి 30) డి 31) బి 32) సి 33) ఎ 34) సి 35) ఎ 36) సి 37) బి 38) బి 39) డి 40) ఎ

SAKSHI